ఇండస్‌ఇండ్ బ్యాంక్ డెబిట్ కార్డును ఉపయోగించడానికి నిబంధనలు

నియమ నిబంధనలు

ముఖ్య విషయం: ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ ('బ్యాంక్') డెబిట్ కార్డును ఉపయోగించడానికి ముందు దయచేసి మీరు ఈ డెబిట్ కార్డు నియమ నిబంధనలను తప్పకుండా చదవాలి. డెబిట్ కార్డును ఉపయోగించడం ద్వారా ఇక్కడ ఇవ్వబడిన నియమ నిబంధనలన్నిటికీ మరియు వాటికి బద్దులై ఉండటానికి మీరు బేషరతుగా అంగీకరిస్తున్నారు మరియు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నిబంధనలు, ఆర్‌బిఐ యొక్క ఎక్స్‌చేంజ్ కంట్రోల్ నిబంధనలను, ఫారెన్ ఎక్స్‌చేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ 1999 ("ఫెమా"), చట్టం క్రింద రూపొందించిన నియమ మరియు ఎప్పటికప్పుడు సవరించినట్లుగా/మార్చినట్లుగా/వర్తించినట్లుగా మరియు ఎప్పటికప్పుడు అమలులో ఉన్న ఇతర సంబంధిత చట్ట సవరణను అనువర్తించవలసిన బాధ్యత మీపై ఉందని మీరు అంగీకరిస్తున్నారు. మీ సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్/కరెంట్ అకౌంట్‌ల నియమ నిబంధనలకు లేదా బ్యాంక్ తెలియజేసిన విధంగా ఏవైనా ఇతర నిబంధనలకు కూడా మీరు కట్టుబడుతూనే ఉంటారు.

నిర్వచనాలు:

"**కార్డు**" **లేదా** "**డెబిట్ కార్డు**" అంటే కార్డుహోల్డర్ సమ్మతితో బ్యాంకు వాళ్ళకు జారీచేసిన మాస్టర్ కార్డు/వీసా/రూపే డెబిట్ కార్డు. డెబిట్ కార్డు అనేది సేవింగ్/కరెంట్ బ్యాంక్ అకౌంట్‌కి అనుసంధానం చేసిన, గుర్తింపును కలిగివున్న భౌతిక లేదా వర్చువల్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్, నిర్ణీత నియమ నిబంధనలకు లోబడి, దీనిని నగదు విత్‌డ్రా చేసుకోవడానికి, ఆన్‌లైన్ చెల్లింపులు చేయడానికి, పిఒఎస్ టెర్మినల్/క్విక్ రెస్పాన్స్ (క్యూఆర్) కోడ్ లావాదేవీలు చేయడానికి ఉపయోగించవచ్చు.

"**కార్డుహోల్డర్**" అంటే ఇండస్‌ఇండ్ బ్యాంక్ డెబిట్ కార్డును బ్యాంకు జారీచేసిన ఖాతాదారుడు.

"**అకౌంట్(లు)**" అంటే డెబిట్ కార్డును చెల్లుబాటయ్యేలా ఆపరేట్ చేయడానికి అర్హమైన అకౌంట్(లు)గా బ్యాంక్ నియుక్తం చేయబడిన కార్డుహోల్డర్‌ల సేవింగ్స్ లేదా కరెంట్ అకౌంట్‌లు.

"**అకౌంట్‌హోల్డర్(లు)/ఖాతాదారు(లు)** అంటే చెల్లుబాటయ్యే సేవింగ్స్ లేదా కరెంట్ అకౌంట్‌ని బ్యాంకులో కలిగివున్న వ్యక్తులు.

"**ఎటిఎం**" అంటే ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్ అని. ఇది భారతదేశంలో లేదా విదేశాల్లో ఉండొచ్చు, అది బ్యాంక్‌ది లేదా ఇతర షేర్డ్ నెట్‌వర్క్‌లో మరొక బ్యాంక్ దేనిదైనా అయివుండొచ్చు, దీనిలో ఇతర పనులతో పాటు, బ్యాంకులో తమకు ఉన్న అకౌంట్(ల)లో ఫండ్స్‌కి ప్రవేశసౌలభ్యం కలిగివుండటానికి కార్డుహోల్డర్ తన డెబిట్ కార్డును ఉపయోగించుకోవచ్చు.

"**పిన్**" అంటే ఖాతాదారు ఎప్పటికప్పుడు ఎంచుకున్న విధంగా, అతనికి బ్యాంకు కేటాయించిన పర్సనల్ ఐడెంటిఫికేషన్ నంబరు (ఎటిఎంలలో నగదు విత్‌డ్రా చేసుకోవడానికి అవసరం మరియు ఇంటర్నెట్ బ్యాంకింగ్ మరియు మొబైల్ బ్యాంకింగ్‌లో లావాదేవీలు అనుమతించబడతాయి).

"**మర్చంట్**" **లేదా** "**మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్**" అంటే ఎక్కడ ఉన్నప్పటికీ కార్డును స్వీకరించే/హానర్ చేసే ఎస్టాబ్లిష్‌మెంట్‌లు (ఫిజికల్/ఆన్‌లైన్) అని అర్థం మరియు వీటిల్లో ఇతర వాటితో పాటు ఇవి ఉంటాయి: ఇండస్‌ఇండ్ బ్యాంక్ లేదా మాస్టర్‌కార్డు/వీసా/రూపే ప్రకటనలు ఇచ్చే స్టోర్స్, షాప్‌లు, రెస్టారెంట్‌లు, విమానయాన సంస్థలు.

"**పాయింట్ ఆఫ్ సేల్ (పిఒఎస్) టెర్మినల్**" అంటే భారతదేశంలో లేదా విదేశంలో నెలకొల్పిన మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో పిఒఎస్ ఎలక్ట్రానిక్ టెర్మినల్. కార్డు లావాదేవీలను ప్రాసెస్ చేసే సామర్థ్యం ఉంటుంది మరియు బ్యాంకులో తనకు గల అకౌంట్‌ని డెబిట్ చేయడం ద్వారా కొనుగోళ్ళు చేయడానికి కార్డును కార్డుహోల్డర వీటిల్లో ఉపయోగించవచ్చు.

"**లావాదేవీ**" అంటే మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లో నగదు విత్‌డ్రాయల్స్, చేసిన కొనుగోళ్ళకు చెల్లింపులు/పొందిన సర్వీసులు, ఎటిఎంలు మరియు/లేదా మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లో కార్డు ఉపయోగించి ఇతర సేవలు పొందడమని అర్థం.

"**అంతర్జాతీయ లావాదేవీ**" అంటే కార్డుహోల్డర అంతర్జాతీయంగా చెల్లుబాటయ్యే తన డెబిట్ కార్డు ద్వారా, భారతదేశం వెలుపల మరియు అంతర్జాతీయ వెబ్‌సైట్‌లు/అప్లికేషన్‌లలో చేసిన లావాదేవీ.

"**కాంటాక్ట్‌రహిత లావాదేవీ**" అంటే మర్చంట్ అవుట్‌లెట్‌లో ఎన్ఎఫ్‌సి ఎనేబుల్డ్ పిఒఎస్ టెర్మినల్స్‌పై ట్యాప్‌తో కార్డు చెల్లింపు. ఏదైనా చిప్/పిన్ ఆధారిత లావాదేవీలంతగా ఈ లావాదేవీలు భద్రమైనవి. డెబిట్ కార్డు నియమ నిబంధనల్లో పేర్కొన్న ఇతర నిబంధనలు కాంటాక్ట్‌రహిత లావాదేవీలన్నిటికీ వర్తిస్తాయి.

"**విఫలమైన లావాదేవీ**" అంటే కమ్యూనికేషన్ లింకుల్లో వైఫల్యం, ఎటిఎంలో నగదు లభించకపోవడం, టైమ్ అవుట్ సెషన్‌లు తదితర లాంటి ఖాతాదారుకు సంబంధం లేని ఏదైనా కారణం వల్ల సంపూర్ణంగా పూర్తిచేయలేకపోయిన లావాదేవీ.

"**మాస్టర్ కార్డు/వీసా/రూపే**" అంటే వీసా/మాస్టర్‌కార్డు ఇంటర్నేషనల్/ఎన్‌పిసిఎల్‌కి చెందిన చిహ్నం.

"**వీసా/మాస్టర్‌కార్డు/రూపే ఎటిఎం నెట్‌వర్క్**" అంటే వీసా/మాస్టర్‌కార్డు/రూపే సింబల్స్‌ని ప్రదర్శిస్తున్న మరియు వీసా/మాస్టర్‌కార్డు/రూపేని హానర్ చేస్తున్న ఎటిఎంలు.

"**ధరించదగినది**" అంటే స్మార్ట్ వాచీలు, వాచ్ క్లాస్, రిస్ట్ బ్యాండ్‌లు, స్టిక్కర్‌లు, కీ చెయిన్స్, మరియు బ్యాంక్ జారీచేసిన ఇతర రూపాలు లాంటి కాంటాక్టురహిత ధరించదగిన డివైస్‌లు, వీటిల్లో ఖాతాదారులు రెగ్యులేటర్/ఖాతాదారు(లు) నిర్ణయించిన పరిమితుల మేరకు కాంటాక్టురహిత లావాదేవీలు చేయడానికి ఈ డివైస్‌లను ఉపయోగించవచ్చు. చెల్లింపు/బ్యాంకింగ్ లావాదేవీ చేయడానికి డెబిట్ కార్డుకు అదనంగా మరియు/లేదా స్థానంలో వీటిని జారీచేయవచ్చు (స్పష్టమైన ఖాతాదారు సమ్మతి ఆధారంగా).

"**ఇండస్ రివార్డులు మరియు/లేదా** "**ఇండీలాయల్టీ ప్రోగ్రామ్**" అంటే కార్డుహోల్డర్‌లకు లాయల్టీ ప్రోగ్రామ్, ఇది డెబిట్ కార్డును ఉపయోగించి చేసే విభిన్న రకాల వ్యయాలకు రివార్డు ఇస్తుంది.

1. డెబిట్ కార్డుకు అర్హత మరియు కార్డుహోల్డర్‌తో గల సంబంధం

కార్డును జారీచేయుట మరియు ఉపయోగించుట రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ), ఫారెన్ ఎక్స్‌చేంజ్ మేనేజ్‌మెంట్ చట్టం (ఫెమా) మరియు బ్యాంక్ జారీచేసినట్లుగా ఎప్పటికప్పుడు అమలులో ఉన్న నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది. తన సేవింగ్స్ మరియు కరెంట్ అకౌంట్‌హోల్డర్‌లకు బ్యాంక్ అంతర్జాతీయ డెబిట్ కార్డు సదుపాయం అందిస్తుంది (అనుమతించదగిన కార్యకలాపాల పద్ధతికి లోబడి). బ్యాంక్ జారీచేసిన డెబిట్ కార్డును మర్చంట్ షాప్స్‌లో షాపింగ్‌కి, ఆన్‌లైన్ షాపింగ్ మరియు చెల్లింపుల కోసం, యుటిలిటి బిల్లులు చెల్లించడం, ఎస్‌ఐపి ద్వారా పెట్టుబడిపెట్టడం లేదా నగదు విత్‌డ్రా చేయడానికి ఉపయోగించవచ్చు.

అనేక ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్/భౌతిక చానల్స్ ద్వారా ఖాతాదారుని అభ్యర్థన మేరకు మాత్రమే కార్డులు జారీచేయబడతాయి, ఇవి సెల్ఫ్ లేదా అసిస్టెడ్ పద్ధతులు, ముఖాముఖి లేదా ఫోన్ ఆధారిత మోడల్స్ అయివుండొచ్చు.

బ్యాంకుకు మరియు కార్డుహోల్డర్‌కి మధ్య సంబంధం కాంట్రాక్చువల్‌గా ఉంటుంది మరియు ఇలాంటి డెబిట్ కార్డులను స్వీకరించడం/ఉపయోగించడం డెబిట్ కార్డును ఉపయోగించడానికి వర్తించే నియమ నిబంధనలను స్వీకరించినట్లుగా భావించబడుతుంది.

ఖాతాదారునికి జారీచేసిన డెబిట్ కార్డు బ్యాంక్ యొక్క ప్రాపర్టీ మరియు బ్యాంకుకు ఈ క్రింది వాటికి హక్కు ఉంది:

- ఏ సమయంలోనైనా కొత్త ప్రయోజనాలను చేర్చడానికి/కార్డు నుండి ఇప్పడున్న కొన్ని ప్రయోజనాలను తొలగించడానికి. బ్యాంకు యొక్క రికార్డు ప్రకారం ఖాతాదారుని అకౌంట్‌పై రిజిస్టరు చేసిన చిరునామా/నంబరు/ఇ-మెయిల్ ఐడిలో ఇప్పడున్న ఏదైనా చానల్ ద్వారా ఖాతాదారుకు తెలియజేయడానికి బ్యాంక్ ప్రయత్నిస్తుంది.
- ఖాతాదారుకు ముందుగా సమాచారం ఇచ్చి, ఆర్‌బిఐ మార్గదర్శకాల దృష్ట్యా, ఖాతాదారుకు కేటాయించిన కార్డును ఆపేయడానికి/నిలిపివేయడానికి; మరియు
- ఖాతాదారు యొక్క సమ్మతి ఆధారంగా, దొంగిలించినట్లుగా/పోగొట్టుకున్నట్లుగా రిపోర్టు చేసిన కార్డుపై ఖాతాదారుకు రీప్లేస్‌మెంట్ కార్డు ఇస్తారు. ఇలాంటి రీప్లేస్‌మెంట్ కార్డుకు చార్జీలు చార్జీల షెడ్యూలులో సూచించినట్లుగా ఉంటాయి.

డెబిట్ కార్డు యొక్క కేటగిరి మరియు ఫీజు కార్డు అనుసంధానం చేయబడిన అకౌంట్ రక మేరకు ఉంటాయి మరియు బ్యాంక్ యొక్క విచక్షణ మేరకు మారిపోతుంటాయి. విశిష్టతలు మరియు ప్రయోజనాలు కార్డు రకం మరియు అకౌంట్ నిర్వహణ మేరకు ఉంటాయి. ఖాతాదారు కోరిన విధంగా కార్డుతో బ్యాంక్ జారీచేసిన కొరియర్‌లో లేఖ ఉంటుంది. సదరు కార్డుకు వర్తించే విశిష్టత వివరాలు దీనిలో తెలియజేయబడతాయి. డెబిట్ కార్డు యొక్క తాజా వర్తించే విశిష్టతలు, ప్రయోజనాలు మరియు అర్హత ప్రామాణికతతో సహా దాని యొక్క ప్రతి రకంపై మరిన్ని వివరాలు పొందడానికి ఖాతాదారు బ్యాంక్ వెబ్‌సైట్‌ని సందర్శించవలసి ఉంటుంది లేదా ఇతర చెల్లుబాటయ్యే కమ్యూనికేషన్ పద్ధతుల ద్వారా బ్యాంకును సంప్రదించాలి, బ్రాంచ్, సంప్రదింపు సెంటర్‌తో సహా. ఎట్టిపరిస్థితుల్లోనూ కార్డుహోల్డర్ డెబిట్ కార్డును బదిలీ చేయలేరు లేదా కేటాయించలేరు.

2. వాడకపు నిబంధనలు

ఎ) లావాదేవీకి అర్హత మరియు పరిమితులు

భారతదేశంలో (దేశీయ మరియు అంతర్జాతీయ కార్డులు) మరియు విదేశాల్లో (అంతర్జాతీయ కార్డులు మాత్రమే) ఉపయోగించడానికి కార్డు చెల్లుతుంది. నేపాల్ మరియు భూటాన్‌లో విదేశీ మారకద్రవ్యం లావాదేవీ చేయడానికి కార్డు చెల్లదు. మాస్టర్ కార్డు/వీసా/రూపే ఎటిఎం నెట్‌వర్క్‌లో సభ్యులుగా ఉన్న ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఎటిఎంలు, ఇతర బ్యాంకుల ఎటిఎంలు మరియు మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లో మాస్టర్ కార్డు/వీసా/రూపే పిఒఎస్ టెర్మినల్స్‌లో, భారతదేశంలో మరియు విదేశంలో ఎప్పటికప్పుడు బ్యాంక్ అనుమతించిన విధంగా, లావాదేవీ ఆప్షన్‌లకు మాత్రమే కార్డు చెల్లుతుంది. మర్చంట్ పిఒఎస్‌లో లావాదేవీ దేనినైనా కార్డు పిన్‌ని ఉపయోగించి అధీకృతం ఇవ్వలసి ఉంటుంది మరియు స్లిప్‌ని పిఒఎస్ టెర్మినల్ జెనరేట్ చేస్తేనే పూర్తిచేయబడుతుంది. కార్డును ఉపయోగించి లేదా ఆర్‌బిఐ మార్గదర్శకాలను పాటిస్తూ, బ్యాంక్ నిర్ణయించిన పరిమితుల మేరకు కార్డు పిన్‌ని ఉపయోగించకుండా వేరబుల్స్/మొబైల్ డివైస్ ఆధారిత అప్లికేషన్‌లు లాంటి కార్డు రూపం కారకాలను ఉపయోగించి కాంటాక్ట్‌లెస్ లావాదేవీలను చేయవచ్చు. మర్చంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ డిమాండ్ చేసిన మీదట, అధీకృతం ఇవ్వడానికి పిఒఎస్ టెర్మినల్ జెనరేట్ చేసిన సేల్స్ స్లిప్‌పై ఖాతాదారు తప్పకుండా సంతకం చేయాలి. మర్చంట్ అవుట్‌లెట్ ఇచ్చిన వస్తువులు/సేవల వల్ల కలిగిన ఏవైనా సమస్యలకు (లోపాలు, డెలివరీలో జాప్యం, నాణ్యత తక్కువగా ఉండటం) బ్యాంకు బాధ్యత వహించదు మరియు ఇలాంటి వివాదం దేనినైనా మర్చంట్‌కి మరియు ఖాతాదారుకు మధ్య పరిష్కరించాలి.

కనిష్ట/గరిష్ట మొత్తాన్ని పరిమితం చేసే హక్కు బ్యాంకుకు ఉంది, కార్డును ఉపయోగించి ప్రతి రోజుకు లావాదేవీని చేయవచ్చు మరియు ఇలాంటి పరిమితులు ఏవైనా కార్డుహోల్డర్ యొక్క అకౌంట్‌లో బ్యాలెన్స్ లభించడానికి లోబడి ఉంటుంది. ఇలాంటి లావాదేవీ పరిమితులు ఎటిఎంలన్నిటికీ వరిస్తాయి మరియు భిన్న బ్యాంక్ నెట్‌వర్క్‌లకు చెందిన భిన్న ఎటిఎంల మధ్య, దేశానికీ దేశానికీ మధ్య మారిపోవచ్చు మరియు ఎప్పటికప్పుడు సవరించవచ్చు. వివిధ ఎటిఎంలు/నెట్‌వర్క్‌ల ద్వారా లావాదేవీలకు ఈ పరిమితుల్లో ఏకరూపత లేని కారణంగా కార్డుహోల్డర్‌కి కలిగే ఏదైనా నష్టానికి లేదా అసౌకర్యానికి బ్యాంక్ బాధ్యత వహించదు. కార్డుపై రెగ్యులేటెడ్ ఫిక్స్‌డ్ ఉపసంహరణ పరిమితులతో మైనర్‌లకు (10 సంవత్సరాల వయస్సు దాటిన వారికి) డెబిట్ కార్డు సదుపాయం ఇవ్వబడుతుంది.

అకౌంట్ రకానికి మరియు ఖాతాదారునికి ఇచ్చిన డెబిట్ కార్డుకు లావాదేవీల యొక్క అధీకృత జాబితా క్రిందకు రాని ఏదైనా లావాదేవీని లేదా కార్డుకు వర్తించినట్లుగా పరిమితులు ఉల్లంఘించబడితే నిరాకరించడానికి బ్యాంకుకు హక్కు ఉంది. ఫెమా నిబంధనలకు వర్తించినట్లుగా అనుమతించదగిన కరెంట్ అకౌంట్ లావాదేవీకి మాత్రమే క్రెడిట్ కార్డును ఉపయోగించగలరు, అదనంగా, ఇలాంటి లావాదేవీ ఏదైనా ఆర్‌బిఐ లేదా భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు తెలియజేసిన నియమ నిబంధనలను కూడా అనువర్తించాలి మరియు పై నియమ నిబంధనలను అనువర్తించకపోవడం వల్ల ఉత్పన్నమయ్యే ఏదైనా జరిమానా/చర్యకు ఖాతాదారు బాధ్యులు అవుతారు.

దేశీయ వ్యక్తులకు లిబరలైజ్‌డ్ రెమిటెన్స్ స్కీమ్ (ఎఆర్ఎస్) క్రింద, ఎల్ఆర్ఐ క్రింద ప్రతి రెమిటెన్స్ లావాదేవీకి పర్మనెంట్ అకౌంట్ నంబరు ('పాన్') ఇవ్వడం తప్పనిసరి, ఈ విషయంలో విఫలమైతే డెబిట్ కార్డుపై అంతర్జాతీయ లావాదేవీ సదుపాయాన్ని బ్యాంక్ నిలిపివేస్తుంది.

అనుమతించిన పరిమితులు మరియు/లేదా భారతదేశంలో వర్తించినట్లుగా మరియు/లేదా కార్డును ఉపయోగించే దేశంలో వర్తించినట్లుగా నియమ నిబంధనలను అతిక్రమించి లేదా సంఘర్షించి ఎటిఎం/పిఒఎస్ సదుపాయాన్ని ఉపయోగించడం ఖాతాదారుని యొక్క పూర్తి రిస్కు, బాధ్యత మరియు లయబిలిటీకి లోబడి ఉంటుంది మరియు తెలిసి లేదా ఇతరత్రా చేసిన ఇలాంటి చర్యకు లేదా కమిషన్ లేదా ఒమిషన్ చర్యకు బ్యాంకును బాధ్యురాలిని చేకూడదు.

బ్యాంకులో తనకు ఉన్న అకౌంట్‌లో ఎలప్పుడూ తగినంత బ్యాలెన్స్ ఉండేలా చూడవలసిన బాధ్యత ఖాతాదారునిది, ప్రత్యేకించి ఎటిఎం నుండి నగదు విత్‌డ్రా చేయడానికి ముందు, మర్చంట్ పిఒఎస్‌లో లేదా ఆన్‌లైన్‌లో లేదా ఏదైనా ఇతర లభించే లావాదేవీ పద్ధతిలో డెబిట్ కార్డు ద్వారా ఏదైనా లావాదేవీ చేయడానికి ముందు. ఎవరైనా ఖాతాదారు–ప్రేరేపించిన లావాదేవీని తగినంత బ్యాలెన్స్ లేని కారణంగా బ్యాంకు హానర్ చేయకపోతే బ్యాంకును బాధ్యురాలిగా చేయకూడదు.

ఎటిఎంలు, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, చాట్‌బోట్, వాయిస్ బేస్‌డ్ చానల్, ఐవిఆర్ మరియు ఇతర నాన్–బ్రాంచ్ డిజిటల్ (ఎన్‌బిడి) చానల్స్ లాంటి వివిధ వ్యక్తిగత–యేతర చానల్స్‌పై ఖాతాదారులను గుర్తించడానికి మరియు ప్రామాణీకరించడానికి కూడా డెబిట్ కార్డులను ఉపయోగించవచ్చు. ఒటిపికి (వన్ టైమ్ పాస్‌వర్డ్) రిజిస్ట్రేషన్, నెట్ బ్యాంకింగ్‌పై రిజిస్ట్రేషన్ ఖాతాదారుకు లభించే ఇలాంటి కొన్ని ఫంక్షనాలిటిస్.

బి) డెలివరబుల్స్

ఖాతాదారులకు డెలివరబుల్స్‌ని స్వాగత కిట్‌తో పాటు గానీ లేదా స్వాగతం కిట్‌ని జారీచేసిన తరువాత స్వతంత్ర మెయిలర్స్ ద్వారా గానీ పంపిణీ చేయడం జరుగుతుంది. డెబిట్ కార్డును కొరియర్ ద్వారా (లేదా ఏదైనా ఇతర డెలివరి పద్ధతి) బ్యాంక్ పంపుతుంది. అందిన కొరియర్ చిరిగిపోలేదని/తెరవబడలేదని/మాసిపోయిన స్థితిలో లేదని ఖాతాదారు తప్పకుండా నిర్ధారించుకోవాలి. ఒకవేళ కొరియర్ ప్యాకేజ్ చిరిగిపోయిన/మాసిపోయిన/తెరిచిన స్థితిలో అందితే, సమీపంలో ఉన్న బ్రాంచిని సందర్శించడం ద్వారా లేదా మొబైల్ బ్యాంకింగ్ ద్వారా వెంటనే బ్యాంకుకు ఖాతాదారు తెలియజేయాలి.

కార్డుకు పాస్‌వర్డ్‌ని స్వాగతం కిట్‌తో పాటు పంపలేదని ఖాతాదారులు తెలుసుకోవాలి. డెబిట్ కార్డు అందిన మీదట, పిఒఎస్ అవుట్‌లెట్‌లలో కస్టమర్‌ని సులభంగా గుర్తించడానికి ఖాతాదారు దీనిపై సంతకం చేయాలి. కార్డును స్వాధీనం చేసుకోవడం/ఉపయోగించడానికి సంబంధించి ఆర్థికంగా లేదా ఇతరత్రా ఏదైనా నష్టం కలిగితే దానికి అతనే పూర్తి బాధ్యత వహించాలి మరియు ఎట్టిపరిస్థితుల్లోనూ దానికి బ్యాంకును బాధ్యురాలిగా చేయకూడదు అని ఖాతాదారు గమనించాలి.

్యాంకు రికార్డుల ప్రకారం ఖాతాదారుని అకౌంట్‌కి రిజిస్టరు చేయబడిన ఖాతాదారుని మెయిలింగ్ చిరునామా/ఇ–మెయిల్/మొబైల్ నంబరుకు డెలివరబుల్స్‌ని (ఉదా: డెబిట్ కార్డు/పిన్ మెయిలర్), ముఖ్యమైన నోటిఫికేషన్‌లు మరియు ఇతర సంబంధిత ఐటమ్స్‌ని బ్యాంక్ పంపవచ్చు. కాబట్టి, మెయిలింగ్ చిరునామా/ఇ–మెయిల్ చిరునామా/మొబైల్ నంబరులో ఏదైనా మార్పును బ్యాంకుకు ఖాతాదారు వెంటనే తెలియజేయవలసి ఉంటుంది. ఖాతాదారు మెయిలింగ్ చిరునామా/ఇ–మెయిల్/మొబైల్ నంబరులో మార్పును తెలియజేయని కారణంగా ఇలాంటి ఐటమ్స్ వల్ల ఖాతాదారుకు కలిగిన ఏదైనా నష్టం/డేమేజ్/వైఫల్యం/తప్పగా డెలివరీ చేయడం వల్ల ఏదైనా నష్టం/డేమేజ్/అసౌకర్యానికి బ్యాంకు బాధ్యత వహించదు.

సి) కార్డు భద్రత

ఆర్‌బిఐ మేండేట్ ప్రకారం బ్యాంక్ చిప్ ఎనేబుల్‌డ్ డెబిట్ కార్డులు జారీచేస్తుంది. భద్రమైన విధానంలో బలమైన మరియు ప్రొసెసింగ్ సమాచారంతో ఈ కార్డులకు ఎక్కువ భద్రత కల్పించబడుతుంది. నకిలీ కార్డులను తయారుచేయడానికి కార్డును ఉపయోగించడాన్ని నిరోధించడంలో ఈ అధునాతన టెక్నాలజీ మరింత ప్రభావవంతంగా ఉంటుంది.

మార్కెట్, రెగ్యులేటరి మరియు బ్యాంక్ యొక్క సొంత వ్యాపార ఇంపరేటివ్స్‌కి అవసరమైన విధంగా, మరియు పిన్, ఒటిపి, లేదా రెగ్యులేటరి పరిధిలో బ్యాంకు ఉపయుక్తమని భావించిన ఏవైనా ఇతర భద్రమైన మార్గాల్లో, రెండు కారకాల ప్రామాణీకతను ఉపయోగించి లావాదేవీలకు ఉపయోగించేలా ఖాతాదారులకు డెబిట్ కార్డును జారీచేయవచ్చు.

లావాదేవీలు చేయడానికి కార్డును యాక్టివేట్ చేయడానికి ఖాతాదారు తప్పకుండా కార్డు పిన్‌ని సెట్ చేయాలి. ఇండస్‌ఇండ్ బ్యాంక్ మొబైల్ బ్యాంకింగ్/నెట్‌బ్యాంకింగ్/వెబ్‌సైట్ ఎటిఎం ఉపయోగించి లేదా ఫోన్ బ్యాంకింగ్ ద్వారా పిన్‌ని సెట్ చేసుకోవచ్చు. కొన్ని అకౌంట్ రకాలు మరియు/లేదా ఖాతాదారుని అభ్యర్థన మేరకు సీల్‌డ్ ఎన్వలప్‌లో ఖాతాదారుకు భౌతిక పిన్‌ని బ్యాంక్ పంపవచ్చు. ఈ పరిస్థితిలో కార్డును యాక్టివేట్ చేయడానికి, ఖాతాదారు పిన్‌ని రిసెట్ చేయవచ్చు/మార్చవచ్చు (ఇండస్‌ఇండ్ మొబైల్ బ్యాంకింగ్/నెట్ బ్యాంకింగ్/వెబ్‌సైట్ ఎటిఎం ఉపయోగించి లేదా ఫోన్ బ్యాంకింగ్ ద్వారా) లేదా భౌతిక పిన్‌ని ఉపయోగించి పిఒఎస్/ఎటిఎంలో లావాదేవీ చేయవచ్చు. భౌతిక పద్ధతిలో బ్యాంక్ పంపిన తొలి పాస్‌వర్డ్‌లు/పిన్‌లను వెంటనే మార్చుకోవలసిందిగా సిఫారసు చేయబడుతోంది. ఇ–కామర్స్ లావాదేవీ ప్రామాణీకతకు ఒటిపి, ఖాతాదారు యొక్క రిజిస్టర్డు మొబైల్ నంబరుకు పంపబడుతుంది.

పిన్స్/ఒటిపి జారీచేసేటప్పుడు బ్యాంక్ తీసుకునే జాగ్రత్త గురించి ఖాతాదారులకు తెలియజేస్తామని బ్యాంక్ వాగ్దానం చేస్తోంది. పిన్/లేదా ఏదైనా ఇతర సంబంధిత డేటా కార్డుహోల్డర్‌తో మినహా మరెవ్వరితోనూ పంచుకోబడదని కూడా బ్యాంక్ ధృవీకరిస్తోంది.

పిన్/ఒటిపిని ఉపయోగించి ప్రామాణీకరించిన ఏవైనా లావాదేవీలు చేయడానికి బ్యాంకుకు ఖాతాదారు అధీకృతం ఇస్తున్నారు మరియు కరెక్ట్ పిన్‌ని ఉపయోగించి ఖాతాదారు డెబిట్ కార్డు ద్వారా చేపట్టిన లావాదేవీని ప్రామాణీకరించిన బాధ్యత బ్యాంకుకు ఉండదు.

డెబిట్ కార్డులను సురక్షితంగా ఉంచుట

డెబిట్ కార్డు మరియు పిన్, ఒటిపి, కార్డు సమాచారం మరియు లాగిన్ క్రెడెన్షియల్స్, ఫోన్ బ్యాంకింగ్ క్రెడెన్షియల్స్‌తో సమా దాని క్రెడెన్షియల్స్ మరియు ఇతర సదుపాయాలన్నీ బ్యాంకులో నిర్వహిస్తున్న అకౌంట్‌లో ఆర్థిక లావాదేవీలు చేయడానికి టూల్స్ అనే విషయం ఖాతాదారు తెలుసుకోవాలి. పైన పేర్కొన్న వివరాలను మరియు భవిష్యత్తులో బ్యాంక్ ఇచ్చే సర్వీసులకు ఇతర క్రెడెన్షియల్స్ అన్నిటినీ సురక్షితంగా మరియు గోప్యంగా ఉంచే పూర్తి బాధ్యత ఖాతాదారుది. ఖాతాదారులు ఈ క్రెడెన్షియల్స్‌ని ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవ్వరికీ వెల్లడించకూడదు.

ఖాతాదారులకు డెలివరబుల్స్‌ని స్వాగతం కిట్‌తో పాటు లేదా స్వాగతం కిట్‌ని పంపిణీ చేసిన తరువాత స్వతంత్ర మెయిలర్స్ ద్వారా పంపడం జరుగుతుంది. కెవైసీ నిబంధనల ప్రకారం మరియు బ్యాంకులో నమోదు చేసినట్లుగా సంపూర్ణంగా నిర్ధారించుకున్న ఖాతాదారుని యొక్క కరెస్పాండెన్స్ చిరునామాకు మాత్రమే పంపబడుతుంది.

అత్యున్నత భద్రత కల్పించే ప్రయత్నంలో బ్యాంక్, భౌతిక మెయిల్స్ ద్వారా ఖాతాదారులు పాస్‌వర్డ్‌లు/పిన్‌లు క్లెయిమ్ చేయడాన్ని నిరుత్సాహపరుస్తుంది. ఈ కారణంగా, కొన్ని వ్యక్తిగత వివరాలను అందించిన తరువాత ఆన్‌లైన్‌లో/ఎటిఎం ద్వారా పిన్‌ని జెనరేట్ చేసే ఆప్షన్ ఖాతాదారులకు ఇస్తుంది. అయితే, ఖాతాదారు భౌతికపిన్ మెయిలర్స్‌ని పంపవలసిన అవసరం ఉంటే, ఆ తరువాత ఉత్పన్నమయ్యే ఏదైనా మోసం/దుర్వినియోగానికి బ్యాంక్ బాధ్యతవహించదు. డెబిట్‌కార్డు అందినమీదట, పిఒఎస్ అవుట్‌లెట్‌లలో ఖాతాదారు సులభంగా గుర్తించడానికిఖాతాదారు దీనిపై సంతకం చేయవలసి ఉంటుంది, పిన్స్‌ని తరచుగా మార్చాలి.

డెబిట్ కార్డు వివరాలు, పిన్ వివరాలు, ఒటిపి కార్డుహోల్డర్‌కి మాత్రమే తెలిసేలా మరియు ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవ్వరికీ కార్డుహోల్డర్ వెల్లడించకుండా ఖాతాదారులు నిర్ధారించుకోవాలి మరియు పిన్/ఒటిపిని గోప్యంగా ఉంచడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఒకవేళ అకౌంట్‌ని మూసివేస్తే/కార్డును సరెండర్ చేస్తే– నియమితులైన బ్యాంక్ అధికారికి బ్యాంక్ బ్రాంచ్ ప్రాంగణం లోపల కాకుండా మరొక వ్యక్తి ఎవ్వరికీ డెబిట్ కార్డును ఖాతాదారులు అందజేయకూడదు.

డెబిట్ కార్డును మరియు పిన్‌ని జాగ్రత్తగా ఉంచుకోవలసిన బాధ్యత ఖాతాదారుది. ఎటిఎం/పిఒఎస్‌లో పిన్‌ని నమోదు చేసేటప్పుడు మరెవ్వరూ దానిని చూడలేదని ఖాతాదారు నిర్ధారించుకోవాలి.

పిన్ మరియు కార్డును వేర్వేరుగా ఉంచుకోవాలనే మార్గదర్శనంతో సహా ఎల్లవేళలా కార్డు విషయంలో జాగ్రత్త తీసుకోవాలని ఖాతాదారుకు సలహా ఇవ్వబడుతోంది, ఈ రెండిటిలో ఏదైనా ఒకదాని విషయంలో రాజీపడినప్పటికీ డెబిట్ కార్డు ఉపయోగించి ఖాతాదారు అకౌంట్‌కి మోసం జరగడానికి ఇవి దారితీయకుండా ఉంటాయి. పిన్‌ని గుర్తుపెట్టుకోవలసిందిగా మరియు పిన్‌ని స్టేషనరీగా ఉంచవద్దని లేదా ఇతరులకు ప్రవేశసాలభ్యం ఉండేలా ఎక్కడా రాయవద్దని, తద్వారా ఖాతాదారుని అకౌంట్‌కి రక్షణ ఉండేలా చూడాలని కూడా ఖాతాదారుకు సలహా ఇవ్వబడుతోంది.

కార్డును సురక్షితంగా ఉంచుకోవడానికి మరియు నిజాయితీగా లేదా నిజాయితీ లేకుండా రికార్డుకు యాక్సెస్ పొందినప్పటికీ, మూడవ పక్షం గ్రహించగలిగేలా లేదా ఇతరత్రా అందుబాటులో ఉండేలా ఏ రూపంలో కూడా పిన్‌ని నమోదు చేయకుండా ఉండటానికి తగిన చర్యలన్నిటినీ తీసుకోవలసిన బాధ్యత కార్డుహోల్డర్‌కి ఉంది.

డి) లావాదేవీ నోటిఫికేషన్ మరియు ఇతరకమ్యూనికేషన్

రెగ్యులేటరి మార్గదర్శకాల ప్రకారం డెబిట్ కార్డును ఉపయోగించి చేసిన లావాదేవీలకు ఖాతాదారులకు ఎస్ఎంఎస్ మరియు ఇ-మెయిల్ ఎలర్ట్‌లు పంపబడతాయి. వాట్సాప్ మరియు ఇతర డిజిటల్ చానల్స్ ద్వారా కూడా బ్యాంక్ ఈ ఎలర్ట్‌లను ఎనేబుల్ చేయవచ్చు. ఇంకా, డెబిట్ కార్డుకు సంబంధించిన ఇతర నోటిఫికేషన్‌లు/కమ్యూనికేషన్‌ని, బ్యాంకు రికార్డుల్లో లభించినట్లుగా, ఖాతాదారు యొక్క రిజిస్టర్డు మొబైల్ నంబరుకు మరియు ఇ-మెయిల్ ఐడికి పంపబడతాయి. ఇ-మెయిల్ ఐడి/మొబైల్ నంబరులో మార్పు విషయాన్ని తెలియజేయని కారణంగా కలిగిన ఏదైనా నష్టం/డేమేజ్/విఫలం/తప్పుగా డెలివర్ చేయడం వల్ల ఖాతాదారుకు కలిగిన ఏదైనా నష్టం/డేమేజ్/అసౌకర్యానికి బ్యాంక్ బాధ్యత వహించదు.

డెబిట్ కార్డుపై చేసిన లావాదేవీల చరిత్ర పొందడానికి ఖాతాదారు ఫోన్ బ్యాంకింగ్ ఆప్షన్ లేదా బ్యాంక్ యొక్క ఇంటర్నెట్/మొబైల్ బ్యాంకింగ్‌ని ఉపయోగించవచ్చు. స్టేట్‌మెంట్‌లో ఏవైనా దోషాలను/అవకతవకలను 15 రోజుల లోపు ఖాతాదారు రిపోర్టు చేయాలి. ఒకవేళ 15 రోజుల లోపు ఖాతాదారు నుండి రివర్ట్ రాకపోతే స్టేట్‌మెంట్ కరెక్టుగా ఉందని బ్యాంక్ భావిస్తుంది.

ఇ) కార్డు పోగొట్టుకొనుట/మోసం

ఒకవేళ ఈ క్రింది సంఘటనలు ఏవైనా కలిగితే బ్యాంకుకు తెలియజేయవలసిందిగా ఖాతాదారుకు సలహా ఇవ్వడమైనది:-

ఎ. కార్డు పోగొట్టుకొనుట లేదా దొంగిలించబడుట లేదా స్కిమ్మింగ్ లేదా కార్డు డేటా కాపీయింగ్ జరిగినట్లుగా తెలియుట;

బి. ఖాతాదారుని అకౌంట్‌లో అనధికారిక లావాదేవీ గురించి తెలియుట.

ఇలాంటి సంఘటన దేనినైనా రిపోర్టు చేయడానికి ఖాతాదారు వెంటనే బ్యాంకుకు తెలియజేయాలి (ఫోన్ బ్యాంకింగ్ ద్వారా/సమీపంలో ఉన్న బ్రాంచిని సందర్శించడం ద్వారా/ఏదైనా ఇతర చెల్లుబాటయ్యే కమ్యూనికేషన్ చానల్ ద్వారా).

కార్డు సర్వీసింగ్ సంబంధ విషయాలకు ఖాతాదారుకు ఈ క్రింది చానల్స్ లభిస్తున్నాయి:

i . బ్రాంచ్‌లు: ఫిర్యాదు దాఖలు చేయడానికి లేదా పోగొట్టుకున్న/దొంగిలించబడిన కార్డును హాట్ లిస్టులో పెట్టవలసిందిగా కోరుతూ బ్యాంక్ బ్రాంచ్ దేనికైనా కార్డుహోల్డర్ విచ్చేయవచ్చు.

ii. కాంటాక్టు సెంటర్: టోల్ ఫ్రీ మరియు టోల్ నంబర్లతో బ్యాంకుకు 24*7 కాల్ సెంటర్‌లు ఉన్నాయి. పగలు లేదా రాత్రి ఏ సమయంలోనైనా కస్టమర్ బ్యాంకుకు కాల్ చేయవచ్చు మరియు ఇక్కడ ఫిర్యాదు లేదా అభ్యర్థన చేయవచ్చు. పోగొట్టుకున్న/దొంగిలించబడిన కార్డును ఇక్కడ ఆన్‌లైన్‌లో హాట్ లిస్ట్ చేయవచ్చు.

iii. ఇండస్‌ఇండ్ బ్యాంక్ నెట్ బ్యాంకింగ్/ఇండస్‌ఇండ్ బ్యాంక్ మొబైల్ బ్యాంకింగ్: తమ డెబిట్ కార్డును బ్లాక్ చేయడానికి ఖాతాదారులు డిజిటల్ చానల్స్‌ని ఉపయోగించవచ్చు, కార్డుల రీప్లేస్‌మెంట్ కోసం అభ్యర్థించవచ్చు, లావాదేవీ పరిమితులను నిర్వహించవచ్చు.

iv. ఎస్ఎంఎస్ సర్వీస్: డెబిట్ కార్డులను బ్లాక్ చేయడానికి ఖాతాదారులు ఎస్ఎంఎస్ సర్వీసులను ఉపయోగించవచ్చు.

పైన పేర్కొన్న అంశాలపై మరిన్ని వివరాలను బ్యాంక్ వెబ్‌సైట్‌లో కార్డ్స్ ట్రే క్రింద జాబితాగా ఇవ్వబడిన డెబిట్ కార్డుల పేజీ లోని ఎఫ్ఎక్యూ సెక్షన్‌లో చూడవచ్చు. కార్డు ఎక్కడో పెట్టి మరచిపోతే లేదా తప్పుడు చేతుల్లోకి కార్డు పోతే లేదా కార్డు పోగొట్టుకున్నట్లుగా/దొంగిలించబడినట్లుగా ఖాతాదారు రిపోర్టు చేయడానికి ముందు అది దుర్వినియోగం చేయబడటం వల్ల ఉత్పన్నమైన మోసపూరిత లావాదేవీలకు/కార్డు దుర్వినియోగానికి బ్యాంకు బాధ్యత వహించదు.

తన డెబిట్ కార్డు పోయిందని, దొంగిలించబడిందని లేదా క్యాప్చర్ అయిందని బ్యాంకుకు ఖాతాదారు తెలియజేస్తే, బ్యాంక్ తాజా కార్డు జారీచేస్తుంది (వర్తించినట్లుగా చార్జీలతో) మరియు బ్యాంకు రికార్డుల్లో ఉన్న ఖాతాదారుని చిరునామాకు పంపబడుతుంది.

ఎఫ్) టెర్మినేషన్

డెబిట్ కార్డును రద్దుచేయవలసిందిగా కూడా ఖాతాదారు బ్యాంకును అభ్యర్థించవచ్చు. కార్డును రద్దుచేయవలసిందిగా బ్యాంకుకు ఖాతాదారు నుండి అభ్యర్థన అందిన సమయంలో డెబిట్ కార్డుపై పెండింగులో ఉన్న ఏవైనా బకాయిలను చెల్లించవలసిన బాధ్యత ఖాతాదారుది. బ్యాంకులో ఖాతదారుకు ఉన్న అకౌంట్‌లో ఉన్న ఏదైనా క్రెడిట్‌ని పెండింగు బకాయిలు రాబట్టుకోవడానికి వినియోగించుకునే హక్కు బ్యాంకుకు ఉంది.

ఖాతాదారు అయస్కాంత స్ట్రిప్ మీదుగా డెబిట్ కార్డును రెండు ముక్కలుగా విరగ్గొట్టాలి మరియు కార్డు సరెండరింగ్/టెర్మినేషన్/హాట్ లిస్టింగ్‌పై చిప్ చేయాలి.

ఒకవేళ అకౌంట్‌ని మూసివేస్తే, ఖాతాదారు ఎటిఎం/డెబిట్ కార్డును బ్యాంకుకు తిరిగివ్వాలి. ఇలాంటి ఇన్‌స్ట్రుమెంట్‌లను పోగొట్టుకున్న కారణంగా ఖాతాదారుకు కలిగిన ఏదైనా నష్టానికి బ్యాంక్ బాధ్యత వహించదు. ఏవైనా కారణాలతో ఖాతాదారు తన బ్యాంక్ అకౌంట్‌ని మూసివేస్తే, కార్డు డీయాక్టివేట్ చేయబడుతుంది మరియు వెంటనే కార్డును నాశనం చేయవలసిందిగా ఖాతాదారుకు సలహా ఇవ్వబడుతోంది.

వ్యాపార లేదా భద్రత కారణాలతో అవసరమని బ్యాంక్ సహేతుకంగా నమ్మితే ముందుగా నోటీసు ఇవ్వకుండానే ఏ సమయంలోనైనా, కార్డు వాడకాన్ని కూడా బ్యాంక్ పరిమితం చేయవచ్చు, ఆపేయవచ్చు లేదా సస్పెండ్ చేయవచ్చు.

జి) చెల్లుబాటు

గడువు ముగింపు నెలగా కార్డుపై సూచించిన నెలలో ఆఖరి పని దినం వరకు కార్డు చెల్లుతుంది. కార్డు ముఖంపై తెలియజేసిన కాలానికి కార్డు చెల్లుతుంది. అకౌంట్ స్టేటస్, డెబిట్ కార్డు స్టేటస్, లావాదేవీ స్టేటస్ తదితర వాటిని సమీక్షించిన తరువాత, కార్డు గడువు ముగింపు తేదీ కంటే ముందుగానే, తన స్వీయ విచక్షణ మేరకు అర్హులైన ఖాతాదారులకు రెన్యువల్ డెబిట్ కార్డును బ్యాంకు పంపుతుంది. రెన్యువల్ చేసిన కార్డును విడుదల చేయడానికి ముందు ఖాతాదారులకు ఈ విషయం తెలియజేయబడుతుంది మరియు దీనిని నిరాకరించే ఆప్షన్ వాళ్ళకు ఉంది.

కార్డులన్నీ జారీ/పునఃజారీ చేయబడే సమయంలో, భారతదేశం లోపల కాంటాక్టు బేస్ పాయింట్లలో (ఎటిఎం మరియు పిఒఎస్, అంటే పాయింట్ ఆఫ్ సేల్ డివైస్‌లు) ఉపయోగించడానికి మాత్రమే ఎనేబుల్ చేయబడతాయి. వాడకపు ప్రాధాన్యతను ఖాతాదారు ఎనేబుల్/డిజేబుల్ చేయవచ్చు మరియు బ్యాంక్ యొక్క నెట్ బ్యాంకింగ్/మొబైల్ బ్యాంకింగ్ ద్వారా ఎటిఎం/పిఒఎస్/ఇ-కామర్స్/కాంటాక్ట్‌లెస్‌ల్లో దేశీయ మరియు అంతర్జాతీయ లావాదేవీ పరిమితులను మార్చడం ద్వారా ఏ సమయంలోనైనా కార్డుపై లావాదేవీ పరిమితులను మేనేజ్ చేయవచ్చు.

ఎన్ఆర్ఒ ఖాతాదారులకు, డెబిట్ కార్డులు దేశీయ లావాదేవీలకు మాత్రమే జారీచేయబడతాయి, కాబట్టి అంతర్జాతీయ లావాదేవీ పరిమితులను ఎనేబుల్ చేసుకోలేరు.

హెచ్) విశిష్టతలు మరియు ఫీజు:

• ఫీజు:

ఏదైనా ఎటిఎం/పిఒఎస్/ఇతర డివైస్‌ల్లో కార్డును ఉపయోగించడం వల్ల సర్వీస్ చార్జీ మరియు/లేదా లావాదేవీ ఫీజు మరియు లేదా ప్రాసెసింగ్ మరియు/లేదా కన్వర్షన్ ఫీజును సంబంధిత అకౌంట్‌కి విధించవచ్చు. కార్డుపై లావాదేవీలు విధించబడిన చార్జీలు/ఫీజు/కన్వర్షన్ చార్జీలు ఏవైనా సంబంధిత అకౌంట్‌కి డెబిట్ చేయబడతాయి మరియు వీటిని చెల్లించవలసిన పూర్తి బాధ్యత ఖాతాదారుపై ఉంటుంది.

బ్యాంక్ వెబ్‌సైట్‌లో లభించే చార్జీల షెడ్యూలు క్రింద లభిస్తున్న వివరాల ప్రకారం, డెబిట్ కార్డు జారీ/పయోగం/రీప్లేస్‌మెం/హాట్-లిస్టింగ్ కోసం ఫీజు/చార్జీలు.

• రివార్డుల ప్రోగ్రామ్:

ఇండస్ రివార్డులు మరియు/లేదా ఇండీ లాయల్టీ ప్రోగ్రామ్‌లు అనేవి బ్యాంకు యొక్క డెబిట్ కార్డులను కలిగివున్న ఖాతాదారులకు ప్రత్యేక కస్టమర్ రివార్డు ప్రోగ్రామ్.

ఈ ప్రోగ్రామ్ క్రింద, ఖాతాదారులు డెబిట్ కార్డుపై రివార్డు పాయింట్లు/ఇండీ జెమ్స్‌ని కూడబెట్టుకోవచ్చు. ఇలాంటి పాయింట్‌ల గడువు ముగిసిపోవడానికి ముందు ఖాతాదారు కలిగివున్న డెబిట్ కార్డు రకంపై ఆధారపడి అకౌంట్‌కి క్యాష్‌బ్యాక్‌గా లేదా కేటలాగ్ రిడంప్షన్‌పై ఇలాంటి పాయింట్లను రిడీమ్ చేసుకోవచ్చు.

ఖాతాదారు చేసిన లావాదేవీలన్నీ ఇండస్ రివార్డ్స్ ప్రోగ్రామ్ లేదా ఇండీ లాయల్టీ ప్రోగ్రామ్స్ క్రింద ప్రయోజనానికి అర్హమైనవి కావు. బ్యాంక్ వెబ్‌సైట్ నుండి లేదా మొబైల్ బ్యాంకింగ్‌ని ఉపయోగించి బ్యాంక్‌ని సంప్రదించడం ద్వారా లేదా బ్యాంక్ యొక్క ఏదైనా బ్రాంచ్‌ని స్వయంగా సందర్శించడం ద్వారా లేదా ఏదైనా ఇతరచెల్లుబాటయ్యే కమ్యూనికేషన్ పద్ధతి ద్వారా, అర్హతగల లావాదేవీల జాబితాను ఖాతాదారు నిర్ధారించుకోవాలి.

ఇండస్ రివార్డ్స్ లేదా ఇండీ లాయల్టీ ప్రోగ్రామ్ ద్వారా సంపాదించుకున్న రివార్డు పాయింట్లను బ్యాంక్ యొక్క రివార్డు రిడంప్షన్ పాలసీ ప్రకారం రిడీమ్ చేసుకోవచ్చు. ఎప్పటికప్పుడు బ్యాంక్ నిర్ధారించుకున్న రివార్డు పాయింట్‌ల యొక్క థ్రెషోల్డ్ సంఖ్యలో కూడబెట్టుకున్న తరువాత మాత్రమే ఖాతాదారులు రివార్డు పాయింట్లను రిడీమ్ చేసుకోగలరు.

రివార్డు పాయింట్లు కూడబెట్టుకోవడం/రిడంప్షన్, క్యాష్ బ్యాక్ అర్హత/క్యాష్ బ్యాక్ సొమ్ము లేదా ఖాతాదారు అకౌంట్‌కి క్యాష్ బ్యాక్‌ని జమచేసిన సమయానికి సంబంధించి ఏవైనా వివాదాలు/తేడాలు ఉంటే, బ్యాంక్ తుది నిర్ణయం తీసుకుంటుంది మరియు దీనికి ఖాతాదారులు కట్టుబడాలి.

రివార్డు ప్రోగ్రామ్‌లు మరియు ఇతర ప్రమోషనల్ కార్యకలాపాలు నిర్దిష్ట కాల పరిమితి లోపు ఉంటాయి మరియు ఖాతాదారుకు ముందుగా తెలియజేయకుండా బ్యాంక్ ఏ సమయంలోనైనా వీటిని నిలిపివేయవచ్చు.

i) ఇన్సూరెన్స్:

కార్డు రకం ఆధారంగా ఖాతాదారుకు అంతర్గతంగా నిర్మించిన బీమా రక్షణతో (కాంప్లిమెంటరీ/ప్రైస్‌డ్) డెబిట్ కార్డు రావచ్చు. బీమా రక్షణల్లో పొగొట్టుకున్న కార్డు బాధ్యత, కొనుగోలు రక్షణ, వ్యక్తిగత ప్రమాద మరణ బీమా, విమాన ప్రమాద బీమా, చెక్‌డ్ బ్యాగేజ్ బీమాలో జాప్యంకావడం, ఎటిఎం అసాల్ట్ ఇన్సూరెన్స్, ఆన్‌లైన్ మోసం రక్షణ బీమా తదితరవి సంబంధిత బీమా రక్షణకు వర్తించినట్లుగా నియమ నిబంధనలపై ఉంటాయి. బ్యాంక్ ఇచ్చిన బీమా రక్షణకు వర్తించినట్లుగా నియమ నిబంధనలను అనువర్తించిన తరువాత మాత్రమే ప్రయోజనాలను క్లెయిమ్ చేయడానికి ఖాతాదారులకు హక్కు ఉంది.

బీమా సొమ్ము కార్డు రకం, అకౌంట్, ఉపయోగించుట తదితర వాటిపై ఆధారపడి మారిపోతుంది. తన విచక్షణ మేరకు ఎప్పటికప్పుడు ఇలాంటి బీమా నియమ నిబంధనలను మార్చే హక్కు బ్యాంకుకు ఉంది. క్లెయిమ్ మరియు డాక్యుమెంటేషన్ ప్రక్రియతో పాటు తాజాగా వర్తించే బీమా రక్షణ వివరాలు మరియు సంబంధిత నియమ నిబంధనల కోసం ఖాతాదారు బ్యాంక్ వెబ్‌సైట్‌ని చూడాలి. వివరాలు https://www.indusind.com/in/en/personal/insurance-on-card.html లో లభిస్తాయి. వ్యక్తిగత ప్రమాద మరణం, విమాన ప్రమాద బీమా తదితర లాంటి నామినీ వివరాలు అవసరమైన క్లెయిమ్ విషయంలో, డెబిట్ కార్డుకు అనుసంధానం చేయబడిన అకౌంట్‌లో లభించినట్లుగా, ''వ్యక్తిగత క్లయింట్‌ల'' యొక్క నామినీ వివరాలు బీమా ప్రయోజనాలను క్లెయిమ్ చేసే ఉద్దేశంతో ఉపయోగించబడతాయి. ఒకవేళ ఖాతాదారు యొక్క నామినీ వివరాలు అకౌంట్‌లో లభించకపోతే, డాక్యుమెంటేషన్ నిర్ధారించినట్లుగా ''వ్యక్తిగత క్లయింట్'' యొక్కచట్టబద్ధ వారసులు మరియు బీమా కంపెనీకి కావలసినట్లుగా తగిన ప్రక్రియ క్లెయిమ్‌ని ప్రారంభించవచ్చు. వ్యక్తిగతం కాని అకౌంట్‌కి, ఖాతాదారు లాంటి సంస్థ, కంపెనీలు తదితరవి, నామినీ వివరాలు లభించని చోట, నామినీ వివరాలు అవసరమయ్యే డెబిట్ కార్డుపై బీమా రక్షణ వర్తించవు. బీమా లభ్యత ప్రతి స్టేట్‌మెంట్‌లో ఇతర సమాచారంతో పాటు చేర్చబడింది.

- **యాడ్-ఆన్ కార్డులు:**

ప్రొడక్ట్ విశిష్టతలపై ఆధారపడి, ఇప్పడున్న సేవింగ్స్ అకౌంట్‌కి యాడ్-ఆన్ డెబిట్ కార్డులకు ఖాతాదారులకు హక్కు ఉంది. ఈ యాడ్-ఆన్ కార్డులను ఉపయోగించడం ఖాతాదారు యొక్క పూర్తి బాధ్యత మరియు ఈ విశిష్టతను ఆప్షన్‌గా మాత్రమే కల్పిస్తుంది. యాడ్-ఆన్ డెబిట్ కార్డుల యొక్క పరిమితులు, చార్జీలు మరియు విశిష్టతలు డెబిట్ కార్డు రకం ప్రకారంగా ఉంటాయి మరియు ప్రాథమిక అకౌంట్‌హోల్డర జారీచేసిన డెబిట్ కార్డుపై ఆధారపడి ఉండదు.

1) సమాచారంపంచుకొనుట/వెల్లడించుట:

బ్యాంక్ డెబిట్ కార్డును స్వీకరించడం ద్వారా మరియు ఉపయోగించడం ద్వారా, ఖాతాదారు ఉద్దేశపూర్వకంగా రిజిస్టరు చేసిన/పంచుకున్న మరియు భవిష్యత్తులో ఏ సమయంలోనైనా బ్యాంకుతో ఉద్దేశపూర్వకంగా రిజిస్టరు చేసుకునే/పంచుకునే ఖాతాదారుని యొక్క రిజిస్టర్డు కమ్యూనికేషన్ కాంటాక్టు చిరునామాలు/వివరాలతో సహా (పోస్టల్, ఇ-మెయిల్, మొబైల్ నంబరు, సామాజిక మాధ్యమం వేదికలు/చానల్స్ తదితరవి) ఏదైనా సమాచారం మరియు/లేదా డాక్యుమెంట్లను ఖాతాదారు స్వీకరిస్తున్నారు, అధీకృతం ఇస్తున్నారు, ధృవీకరిస్తున్నారు మరియు బ్యాంక్ ఎప్పటికప్పుడు ఉపయోగించడానికి, పంచుకోవడానికి మరియు వెల్లడించడానికి అనుమతిస్తున్నారు.

1. బ్యాంక్ యొక్క ఏదైనా పేరెంట్/సబ్సిడరీ/అఫిలియేట్/అసోసియేట్;
2. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ)/ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీస్ సెంటర్ (ఐఎఫ్ఎస్సి);
3. తన అధీకృత ప్రతినిధి/సంస్థ ద్వారా భారత ప్రభుత్వం;
4. కోర్టులు/పరిశోధన ఏజెన్సీలు;
5. సెక్యూరిటీస్ ఎక్స్‌చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ);
6. స్టాక్ ఎక్స్‌చేంజ్‌ల యొక్క అధీకృత ప్రతినిధులు;
7. ఆడిటర్‌లు మరియు ప్రొఫెషనల్ అడ్వయిజర్లు;
8. బ్యాంక్ వినియోగించుకున్న ఏవైనా మూడవ పక్షాలు మరియు ఎవరైనా ఏజెంట్/సర్వీస్ ప్రొవైడర్‌లు/ప్రొఫెషనల్ అడ్వయిజర్‌లు; ఇలాంటి సమాచారానికి హక్కు ఉన్న ఏదైనా ఇతర లీగల్ సంస్థ/అధీకృత వ్యక్తి;
9. సిబిల్‌తో సహా క్రెడిట్ ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరోలు; మరియు
10. ఇలాంటి సమాచారాన్ని బ్యాంకు పంచుకోవలసిన అవసరం ఉన్న ఏదైనా ఇతర సంస్థ.

సదరు సమాచారాన్ని బ్యాంక్ ఈ క్రింది పనులు వేటికైనా పంచుకోవచ్చు:

1. బ్యాంక్, సెంట్రల్ కెవైసి ద్వారా గానీ మరియు/లేదా బ్యాంక్ యొక్క అధీకృత సర్వీస్ ప్రొవైడర్‌లు/ఏజెన్సీ(లు)/ఖాతాదారుని అకౌంట్‌ల నిర్వహణకు సంబంధించిన ప్రొఫెషనల్ అడ్వయిజర్‌లు/బ్యాంక్ నుండి ఖాతాదారులు పొందిన సర్వీసుల ద్వారా సమాచారం పొందడానికి.
2. ఎపిఐ ఆధారిత ఆధంటికేషన్, ఇక్కడ ఖాతాదారుని వివరాలు బ్యాంక్ యొక్క వెబ్ అప్లికేషన్స్/సిస్టమ్స్‌లో/లేదా తమ బ్యాంకింగ్ అభ్యర్థనలు/దరఖాస్తులను ప్రాసెస్ చేయడానికి ఆటోమేటిక్‌గా పొందబడతాయి/పాపులేట్ చేయబడతాయి; మరియు/లేదా
3. బ్యాంక్ యొక్క ప్రస్తుత ఖాతాదారునిగా ఫీడ్‌బ్యాక్ ఇవ్వడానికి లేదా సాధారణ వినియోగం కోసం ఖాతాదారుకు తప్పకుండా తెలియజేసే బ్యాంక్ యొక్క ప్రొడక్ట్‌లు/సేవల గురించి ఏదైనా రకం ప్రమోషనల్/పరిశోధన/ఫీడ్‌బ్యాక్ ఆధారిత అభ్యాసం; అప్పటి వరకు బ్యాంక్ నిర్వచించిన ప్రక్రియ ప్రకారం తమ రిజిస్టర్డు కమ్యూనికేషన్ చిరునామాలు/వివరాలు వేటినైనా/అన్నిటినీ పొందడానికి కమ్యూనికేషన్‌ని పంపడాన్ని ఆపేయవలసిందిగా ఖాతాదారు బ్యాంకును అభ్యర్థించాలి/తెలియజేయాలి మరియు ఖాతాదారు ఇచ్చిన ఖాతాదారుని యొక్క కమ్యూనికేషన్ సంప్రదింపు వివరాలన్నిటినీ బ్యాంక్ భద్రంగా మరియు గోప్యంగా ఉంచుతుంది. ఖాతాదారు ప్రవాస భారతీయుడు/విదేశీయుడుగా ఉంటే లేదా అయితే, ఈ సమ్మతి ప్రవాస భారతీయునిగా వాళ్ళ హోదా లోపల ఉంటుందని, ఖాతాదారుకు విస్తించినట్లుగా తాము నివసిస్తున్న దేశం యొక్క రెగ్యులేషన్‌లను లేదా శాసనాలను ఏ విధంగా తాము అతిక్రమించడం లేదా ఉల్లంఘించడం లేదని ఖాతాదారు ధృవీకరిస్తున్నారు.

బ్యాంక్ సముచితమని భావించిన విధంగా ఖాతాదారు లేదా వాళ్ళ అకౌంట్‌లు/ఆర్థిక స్థితి గురించి బ్యాంక్‌కు లభించే మార్గాలు వేటి ద్వారానైనా ఏదైనా ఇతర సమాచారాన్ని పొందే హక్కు బ్యాంకుకు ఉంది.

j) ఎటిఎం లావాదేవీలకు సంబంధించిన వివాదాలు:

ఎటిఎం లావాదేవీల కోసం తమ అకౌంట్‌కి తప్ప, ఎంట్రీ డెబిట్ చేయబడిందని కార్డుహోల్డర్ గమనిస్తే, వెంటనే ఈ విషయాన్ని బ్యాంకు దృష్టికి తీసుకెళ్ళవలసిందిగా కార్డుహోల్డర్‌కి సలహా ఇవ్వడమైనది. బ్యాంక్ తన ఫలితాలను పరిశోధిస్తుంది మరియు కార్డుహోల్డర్‌కి రివర్డ్ చేస్తుంది మరియు బ్యాంక్ నిర్ణయం అంతిమం మరియు కార్డుహోల్డర్ దీనికి కట్టుబడాలి. లావాదేవీలకు సంబంధించిన వివాదాలు వేటినైనా ఇలాంటి వివాదాస్పద లావాదేవీ తేదీ నుండి 30 రోజుల లోపు రాతపూర్వకంగా బ్యాంకుకు తెలియజేయవలసి ఉంటుంది.

ఒకవేళ కార్డుహోల్డర్‌కి ఎటిఎం నుండి మానిపోయిన/చిరిగిపోయిన/కోసుకుపోయిన/ఫోర్జ్‌డ్ కరెన్సీ అందితే, కార్డుహోల్డర్ బ్రాంచిని సందర్శించాలి మరియు లేఖ మరియు లావాదేవీ స్లిప్ సమర్పించి నోట్స్‌ని ఎక్స్‌చేంజ్ చేసుకోవాలి మరియు కార్డుహోల్డర్ ఎటిఎంలో లావాదేవీ చేసినట్లుగా ధృవీకరించాలి. ఇతర రూపం క్లెయిమ్ దేనినీ బ్యాంక్ స్వీకరించదు.

ఎటిఎం/టెల్లర్ కౌంటర్ ద్వారా కార్డుహోల్డర్ చేసిన డిపాజిట్‌లో ఫోర్జ్‌డ్/మానిపోయిన/చిరిగిపోయిన నోట్‌లు ఉన్నట్లుగా బ్యాంకు కనుగొంటే, ఫోర్జ్‌డ్/మానిపోయిన/చిరిగిపోయిన నోట్‌ల యొక్క విలువకు సమానంగా అతనికి బ్యాంక్ క్రెడిట్ ఇవ్వదు. ఫోర్జ్‌డ్ కరెన్సీ నోట్‌లను బ్యాంక్ కార్డుహోల్డర్‌కి తిరిగివ్వదు. అయితే, కార్డుహోల్డర్ రాతపూర్వకంగా చేసిన అభ్యర్థనపై ఆధారపడి, మానిపోయిన/చిరిగిపోయిన కరెన్సీ నోట్‌లను బ్యాంక్ తిరిగిస్తుంది. ఎప్పటికప్పుడు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం ఇలాంటి ఫోర్జ్‌డ్/మానిపోయిన/చిరిగిపోయిన నోట్‌ల విషయాన్ని అధికారులకు రిపోర్టు చేయడంపై నిబంధనలు/మార్గదర్శకాలు అన్నిటినీ కూడా బ్యాంక్ అనువర్తిస్తుంది.

ఒకవేళ ఏదైనా వివాదం తలెత్తితే, ఎటిఎం యొక్క ఆడిట్ ట్రయల్‌ని (ముద్రిత/ఎడిట్ చేయలేని విధంగా ఎలక్ట్రానిక్ రూపంలో) అంతిమంగా మరియు వివాదాలన్నిటిలో విస్పష్టమైన సాక్ష్యాధారాలుగా బ్యాంక్ ఉపయోగిస్తుంది. ఆడిట్ ట్రయల్ యొక్క రికార్డింగులకు బద్దులై ఉండటానికి కార్డుహోల్డర్ అంగీకరించాలి.

ఒకవేళ కార్డుహోల్డర్ యొక్క కార్డు వేరే బ్యాంక్ ఎటిఎంల్లో ఇరుక్కుపోతే, బ్యాంకుకు తెలియజేయవలసిందిగా కార్డుహోల్డర్‌కి సలహా ఇవ్వబడుతోంది, దీనివల్ల ఇరుక్కుపోయిన కార్డును బ్లాక్ చేయవచ్చు, మరియు కొత్త కార్డును ఖాతాదారుకు జారీచేయవచ్చు.

k) లావాదేవీ విఫలం/రివర్సల్స్:

సఫలంకాని/విఫలమైన లావాదేవీలను రివర్స్ చేయడానికి కాల పరిమితి మరియు తెలియజేసిన కాల వ్యవధిని చేరుకోవడంలో విఫలమైనందుకు చెల్లించబడే పరిహారం ఈ క్రింది విధంగా ఉంటుంది:

క్ర. సంఖ్య	సంఘటన విశదీకరణ	ఆటో రివర్సల్ మరియు పరిహారానికి ఫ్రేమ్‌వర్క్	
		ఆటో-రివర్సల్ కోసం పట్టే సమయం	చెల్లించబడే పరిహారం
మైక్రో ఎటిఎంలతో సహా ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్స్ (ఎటిఎంలు)			
ఎ)	ఖాతాదారుని అకౌంట్ డెబిట్ అయ్యింది, కానీ నగదు విడుదల కాలేదు.	విఫలమైన లావాదేవీకి ప్రో-యాక్టివ్ రివర్సల్(ఆర్) గరిష్టంగా టి+5 పని దినాలలోపు) చేయబడుతుంది.	టి+ 5 పని దినాలకు మించి జాప్యం జరిగితే రోజుకు రూ. 100/-, అకౌంట్‌హోల్డర్‌కి క్రెడిట్ చేయబడుతుంది.
కార్డు లావాదేవీ			
ఎ)	పిఒఎస్‌లో నగదుతో సహా పాయింట్ ఆఫ్ సేల్ (పిఒఎస్) (కార్డు ప్రజెంట్). అర్థాంట్ డెబిట్ అయ్యింది, కానీ మర్చంట్ లొకేషన్‌లో ధృవీకరణ అందలేదు, అంటే చార్జ్‌స్లిప్ జెనరేట్ కాలేదు.	టి+5 పని దినాలలోపు) ఆటో-రివర్సల్	టి+5 పని దినాలకు మించి జాప్యం జరిగితే రోజుకు ₹100/-
బి)	కార్డు నాట్ ప్రజెంట్(సిఎన్‌పి) (ఇ-కామర్స్) అర్థాంట్ డెబిట్ అయ్యింది, కానీ మర్చంట్ సిస్టమ్‌లో ధృవీకరణ అందలేదు.		

మరిన్ని వివరాల కొరకు మరియు తాజాగా వర్తించే ఫ్రేమ్‌వర్క్ కోసం, బ్యాంక్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన బ్యాంక్ యొక్క ఖాతాదారులకు పరిహారం పాలసీని ఖాతాదారు చూడవచ్చు.

I) **ఖాతాదారు యొక్క పరిమిత బాధ్యత**

(ఎ) ఖాతాదారు యొక్క జీరో బాధ్యత

ఈ క్రింది సంఘటనల్లో అనధికారిక లావాదేవీ కలిగిన చోట జీరో లయబిలిటీకి ఖాతాదారుకు హక్కు ఉంది:

i. బ్యాంక్ పరంగా కంటిబ్యూటరీ మోసం/నిర్లక్ష్యం/లోపం (లావాదేవీని ఖాతాదారుకు రిపోర్టు చేసినా లేదా చేయకపోయినా నిమిత్తం లేకుండా).

ii. మూడవ పక్షం ఉల్లంఘన, ఇక్కడ లోపం బ్యాంకుతో గానీ లేదా ఖాతాదారునితోగానీ ఉండదు, కానీ సిస్టమ్‌లో ఎక్కడో ఒక చోట ఉంటుంది, మరియు అనధికారిక లావాదేవీ జరిగిన విషయం గురించి బ్యాంక్ నుండి కమ్యూనికేషన్ అందినప్పటి నుండి మూడు పని దినాల లోపు బ్యాంకుకు ఖాతాదారు తెలియజేయాలి.

(బి) ఖాతాదారు యొక్క పరిమిత బాధ్యత

ఈ క్రింది కేసుల్లో అనధికారిక లావాదేవీల వల్ల కలిగిన నష్టానికి ఖాతాదారు బాధ్యులవుతారు:

i. ఖాతాదారు నిర్లక్ష్యం వహించడం వల్ల నష్టం కలిగిన కేసుల్లో, వాళ్ళు చెల్లింపు క్రెడెన్షియల్స్‌ని పంచుకోవడం లాంటివి, వాళ్ళు అనధికారిక లావాదేవీని బ్యాంకుకు రిపోర్టు చేసేంత వరకు నష్టం మొత్తాన్ని ఖాతాదారు భరించాలి. అనధికారిక లావాదేవీని రిపోర్టు చేసిన తరువాత కలిగిన ఏదైనా నష్టాన్ని బ్యాంక్ భరించాలి.

ii. అనధికారిక ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీకి బాధ్యత బ్యాంకుకు లేదా ఖాతాదారుకు లేని, కానీ సిస్టమ్‌లో మరెక్కడైనా ఉన్న కేసుల్లో మరియు ఇలాంటి లావాదేవీని బ్యాంకుకు తెలియజేయడంలో ఖాతాదారు జాప్యం చేసిన చోట (బ్యాంక్ నుండి కమ్యూనికేషన్ అందిన తరువాత నాలుగు నుండి ఏడు పని దినాలు), ప్రతి లావాదేవీకి ఖాతాదారుని యొక్క బాధ్యత లావాదేవీ విలువకు లేదా పట్టిక 1లో పేర్కొన్న మొత్తానికి, ఏది తక్కువైతే అది, పరిమితంగా ఉంటుంది.

పట్టిక 1
పేరాగ్రాఫ్ 2 కె) (బి) (2) క్రింద ఖాతాదారు యొక్క గరిష్ట బాధ్యత

అర్థాంట్ రకం	గరిష్ట బాధ్యత (రూ.)
• బిఎస్‌బిడి అర్థాంట్‌లు	5,000
• బిఎస్‌బిడి అర్థాంట్‌లు • ప్రీ-పెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్‌లు మరియు గిఫ్ట్ కార్డులు • ఎంఎస్ఎంఇల యొక్క కరెంట్/క్యాష్ క్రెడిట్/ఓవర్‌డ్రాఫ్ట్ అకౌంట్‌లు • వార్షిక సగటు బ్యాలెన్స్ (మోసం సంఘటన జరగడానికి ముందు 365 రోజుల్లో)/రూ. 25 లక్షల వరకు పరిమితి గల వ్యక్తుల యొక్క కరెంట్ అకౌంట్‌లు/క్యాష్ క్రెడిట్/ఓవర్‌డ్రాఫ్ట్ అకౌంట్‌లు • రూ. 5 లక్షల వరకు పరిమితితో క్రెడిట్ కార్డులు	10,000
• ఇతర కరెంట్ అకౌంట్‌లు/క్యాష్ క్రెడిట్/ఓవర్‌డ్రాఫ్ట్ అకౌంట్‌లన్నీ • రూ. 5 లక్షలకు మించిన పరిమితితో క్రెడిట్ కార్డులు	25,000

ఇంకా, రిపోర్టు చేయడంలో జాప్యం ఏడు పని దినాలకు మించి ఉంటే, బ్యాంకు యొక్క బోర్డు ఆమోదించిన పాలసీ ప్రకారం ఖాతాదారు యొక్క బాధ్యత నిశ్చయించబడుతుంది.

(సి) ఖాతాదారుని యొక్క జీరో బాధ్యత/పరిమిత బాధ్యతకు రివర్సల్ కాలవ్యవధి

ఖాతాదారుకు తెలియజేసిన మీదట, ఖాతాదారు తెలియజేసినప్పటి నుండి 10 పని దినాల లోపు (ఏవైనా బీమా క్లెయిమ్‌ని పరిష్కరించడానికి వేచివుండకుండా) అనధికారిక ఎలక్ట్రానిక్ లావాదేవీలో ప్రమేయం ఉన్న సొమ్మును బ్యాంక్ క్రెడిట్ చేస్తుంది. ఖాతాదారు నిర్లక్ష్యం వహించిన కేసుల్లో కూడా అనధికారిక ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీలకు ఖాతాదారుకు గల ఏదైనా బాధ్యతను మాఫీ చేయాలని కూడా బ్యాంక్ తన స్వీయ విచక్షణ మేరకు నియంత్రించవచ్చు. క్రెడిట్ విలువ ఇలా నివేదించబడిన అనధికారిక లావాదేవీ యొక్క విలువ అవుతుంది.

3. **నియమ నిబంధనల సవరణ:**

బ్యాంక్ తన స్వీయ విచక్షణ మేరకు ఈ డాక్యుమెంటులోని ఏవైనా నిబంధనలను మార్చవచ్చు. అయితే, చార్జింగ్‌కి లేదా దానిలోని షరతులకు ఏవైనా సవరణలను ఖాతాదారుకు 30 రోజుల ముందుగా నోటీసు ఇచ్చిన తరువాత మాత్రమే అమలు చేయబడతాయి. నేరుగా మెయిలర్స్, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ స్టేట్‌మెంట్‌లు, ఇ-మెయిలర్స్ మరియుఎస్ఎంఎస్‌లతో సహా, అనేక కమ్యూనికేషన్ మార్గాల ద్వారా ఇలాంటి మార్పులు ఖాతాదారుకు తెలియజేయబడతాయి. దీనికి అదనంగా ఇవి ఎప్పటికప్పుడు బ్యాంక్ వెబ్‌సైట్లో కూడా అప్‌డేట్ చేయబడతాయి.

30 రోజుల నోటీసు వ్యవధి ముగిసిన తరువాత, ఇలాంటి నోటీసు వ్యవధిలో వాళ్ళు తమ సమ్మతిని ఉపసంహరించుకోకపోతే నిబంధనలను కార్డుహోల్డర్ స్వీకరించినట్లుగా భావించబడుతుంది.

4. **వర్తించే చట్టపరమైన మరియు లీగల్ అధికార పరిధి**

బ్యాంకులో ఉన్న అకౌంట్‌ల యొక్క ఆపరేషన్ లేదా నియమ నిబంధనలు లేదా తన ఖాతాదారులకు బ్యాంకు అందించిన సేవలకు రిపబ్లిక్ ఆఫ్ ఇండియా చట్టాలు వర్తిస్తాయి. వివాదాలు/క్లెయిమ్‌లు/సమస్యలు ఏవైనా ముంబయిలోని కోర్టుల/ట్రిబ్యునల్స్ అధికార పరిధిలోకి తీసుకురాబడతాయి. ఏవైనా కోర్టులు/ట్రిబ్యునల్స్/అథారిటీస్‌లో ఎవరైనా ఖాతాదారునిపై చర్యలు తీసుకునే హక్కు బ్యాంకుకు ఉంది, మరియు ఆ అధికార పరిధికి కస్టమర్ ఇందుమూలంగా సమ్మతిస్తున్నారు.

ఈ నియమ నిబంధనల్లోని ఏదైనా ప్రొవిజన్ చట్టబద్ధంగా ఆమోదయోగ్యంకానిదైతే/అమలుచేయలేనిదైతే/నిషేధించబడితే, అమలుచేయలేకపోయిన పరిధి మేరకు, సదరు ప్రొవిజన్‌కి మాత్రమే వర్తిస్తుంది మరియు నియమ నిబంధనల యొక్క మిగతా ప్రొవిజన్‌లను చెల్లనిదిగా చేయదు.